మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 22.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 15 ॥ సంచిక (Issue): 17 ॥ వెల (Price) రూ.8.00


ద్వాదశి

ఆదివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-53. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 1-22 వరకు. నక్షత్రం: భరణి సాయంత్రం 5-38 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-26 నుంచి తెల్లవారుజామున 5-53 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-13 నుంచి సాయంత్రం 6-52 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-07 నుంచి సాయంత్రం 5-59 వరకు. అమృతకాలం: పగలు 1-16 నుంచి పగలు 2-43 వరకు. ఆరుద్ర కార్తె ఉదయం 6-09 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## అణుకేంద్రాల పైనే గురి



- ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు
- ఇరాన్ సీనియర్ కమాండర్ ఇజాదీ మృతి
- దీటుగా క్షిపణులతో బదులిస్తున్న ఇరాన్

› 7

## అందాల భామల విందుకు 6.25 కోట్లు?




- ఇది రెండు రోజుల డిన్నర్ ఖర్చు మాత్రమే
- ఒక్క ప్లేట్ భోజనానికి అక్షరాలా రూ.లక్ష!
- 'చౌమహల్లా'లో విందు.. సెక్రటేరియేట్‌లో హై టీ
- రెండు ఈవెంట్లకే ఇంత ఖర్చు చేసిన సర్కారు

› 9

# ఇరుగు పొరుగు ఇకమత్

### దిగువన దగా ఎగువన సెగ..

### కాంగ్రెస్ సర్కారు నిద్ర లేవదుగా!!



## మిత్రపక్షం ఎత్తుగడ

ఆంధ్రలో ఉన్నది తెలుగుదేశం ప్రభుత్వం. ఇప్పుడు అది బీజేపీ సర్కారుకు మిత్రపక్షం. మోదీ పదవికి ప్రాణవాయువు. ఇదే అదనుగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాష్ట్రం ఆంధ్రకు అత్యధిక ప్రయోజనం చేకూర్చేందుకు బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. తమిళనాడులో రాజకీయ ప్రయోజనం కోసం ఎదురుచూస్తున్న మోదీకి కూడా లాభం చేకూర్చేలా గోదావరి జలాలను కావేరిలోకి మళ్లించేలా ఎత్తుగడ వేశారు. బేసిన్లు, వాటాలు, ట్రిబ్యునళ్లతో సంబంధం లేకుండా గోదావరి నీళ్లను కొల్లగొట్టే పథకం పన్నారు. **ఇదీ ఏపీపై చంద్రబాబు విజన్!**



## స్వపక్షం అడ్డుకట్ట

కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నదీ బీజేపీ ప్రభుత్వమే. అయినా ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ రాజీపడలేదు. వెంటనే అప్రమత్తమయ్యారు. బనకచర్లతో ఛత్తీస్‌గఢ్‌కు నష్టమని ఆయన కేంద్రానికి విస్పష్టంగా చెప్పారు. అంతటితో ఆగలేదు.. పార్టీ మాది అయితేనేం, కేంద్ర ప్రభుత్వం ఏదైతేనేం.. మా ఛత్తీస్‌గఢ్ ఇంద్రావతి నీళ్లను ఎవరో ఎత్తుకుపోవడం ఏమిటి? మనమే ప్రాజెక్టు కట్టుకుంటే పోలా? అని ఆలోచించారు. తక్షణమే రూ.29 వేల కోట్లతో బోధ్‌ఘాట్ ఆనకట్ట, రూ.20 వేల కోట్లతో మహానది-ఇంద్రావతి లింకు ప్రాజెక్టులను తయారు చేశారు. 359 గ్రామాల పరిధిలోని 9.45 లక్షల ఎకరాలకు తాగు, సాగునీటితో పాటు పారిశ్రామిక అవసరాల కోసం 140 టీఎంసీల వరకు వినియోగించుంటామని కేంద్రం ముందు ప్రతిపాదనలు ఉంచారు. ఇందుకు కేంద్రం సైతం అనుమతినిచ్చిందని ప్రకటించారు. **ఇదీ ఛత్తీస్‌గఢ్ ప్రయోజనాల పట్ల బీజేపీ సీఎంకు ఉన్న కమిట్‌మెంట్!**



## ప్రతిపక్షం వంతపాట!

కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. ఏపీలో ఉన్నది తెలంగాణ బద్ధవ్యతిరేక చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వం. తెలంగాణలో ఉన్నది బీజేపీ, తెలుగుదేశం పార్టీల వ్యతిరేకి అయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ ఏం చేస్తున్నడు? బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిసీ మీనమేషాలు లెక్కబెడుతున్నడు. ఏపీకి హక్కులుంటయ్.. చంద్రబాబును చర్చలకు పిలుస్తా.. మా నీళ్లు వాడుకోవడానికి తెలంగాణకు చంద్రబాబు అనుమతిస్తే బనకచర్లను ఆమోదిస్తా.. అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నడు. గోదావరి నీళ్లను వాడుకోగలిగే మేడిగడ్డకు ఏడాదిన్నరగా మరమ్మతు చేయకుండా, ఛత్తీస్‌గఢ్ లాగా మరిన్ని నీళ్లు వాడుకునేందుకు కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేయకుండా పరోక్షంగా గోదావరిని ఏపీకి అక్కడి నుంచి తమిళనాడుకు తరలించుకుపోయేందుకు పరోక్షంగా సహకరిస్తున్నడు.

**ఇదీ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రికి ఉన్న సోయి!**

# ఇగురం లేని రేవంత్

## ఏపీ, ఛత్తీస్‌గఢ్‌ను చూసీ నేర్చుకోరా?

- ప్రధాని మోదీతో దోస్తీ అదనుగా బనకచర్లతో ఏపీ నీళ్ల వేట
- కేంద్రం 'కావేరి జలక్రీడ'పై అప్రమత్తమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం
- ఇంద్రావతి జలాల కట్టడికి రెండు ప్రాజెక్టుల రూపకల్పన
- సూత్రప్రాయంగా కేంద్ర పర్యావరణ శాఖ అంగీకారం
- ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్న తెలంగాణ సర్కారు
- కేంద్రాన్ని, బాబును ఆపరు.. గోదావరిని వాడరు..
- మేడిగడ్డకు రిపేరు చేయరు.. కొత్త ప్రాజెక్టులు కట్టరు!

### తెలంగాణకు పొంచి ఉన్న పెను ప్రమాదం!

గుండాల కృష్ణ -హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 21 (నమస్తే తెలంగాణ): తమిళనాడులో రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శరవేగంగా ముందుకు తీసుకుపోతున్న గోదావరి-కావేరీ జల క్రీడ ఆసక్తికర మలుపులు తిరుగుతున్నది. వాస్తవానికి ఈ ప్రక్రియపై ఆది నుంచి అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగానే ఉన్నాయి. గతంలో ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం గోదావరిలో మిగులు జలాలపై శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతనే కావేరీ లింకు ప్రాజెక్టు చేపట్టాలని తేల్చి చెప్పింది. అయితే వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో 2024, జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై వేగాన్ని పెంచింది. డీపీఆర్ తయారు చేయడంతో పాటు అనేక సమావేశాలు కూడా నిర్వహించింది. ఈ క్రమంలో ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్ ఏకంగా రెండు ప్రాజెక్టులను చేపడుతున్నది. తమిళనాడులోని కావేరి నదికి గోదావరిజలాలను తరలించుకుపోయే గోదావరి-కావేరీ అనుసంధాన ప్రాజెక్టులో అత్యంత కీలకమైనది ఛత్తీస్‌గఢ్ కేటాయింపులు. ఇప్పటివరకు ఆ రాష్ట్రం వినియోగించుకోని 147.86 టీఎంసీలలో

› 5వ పేజీలో

## 3000 టీఎంసీలు ఎక్కడ?

**గోదావరిలో మిగులు జలాలు అన్నవే లేవన్న కేంద్ర జల సంఘం**

- పోలవరం నుంచి కిందికి వెళ్లేవి 2638 టీఎంసీలే!
- అందులో 80 శాతం నీళ్లు 4 నెలల్లోనే సముద్రంలోకి..
- ఏడాదిలో 8 నెలలకు మిగిలేవి 527 టీఎంసీలు మాత్రమే
- వాటిని ఏపీ-కావేరికి మళ్లిస్తే మరి తెలంగాణ గతేంకాను?

› 5

## మేడిగడ్డలో బరాజే కరెక్ట్

ఛత్తీస్‌గఢ్ నిర్ణయంతో రుజువైన నిజం › 5



యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'ఇండియా ఫోరం' సదస్సుకు వెళ్తున్న కేటీఆర్

# తెలంగాణ.. ఒక సక్సెస్ స్టోరీ

- సంకల్పం గల నాయకుడు అధికారంలో ఉంటే ఏం సాధించగలమో చెప్పడానికి నిదర్శనం
- ప్రపంచ అగ్రగామి ఐటీ సంస్థలకు గమ్యస్థానం
- ఐటీలో బెంగళూరును దాటి మొదటి స్థానానికి
- తలసరి ఆదాయంలో 14 నుంచి అగ్రస్థానానికి
- దేశంలోనే సక్సెస్‌ఫుల్ స్టార్టప్ రాష్ట్రంగా తెలంగాణ
- తెలంగాణ విజయాన్ని అంకెలతోనే కాకుండా ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా చూడాలి
- యూకే 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం'లో కేటీఆర్

ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ గణనీయ పురోగతి సాధించింది. బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన నిర్ణయాల ఫలితంగా హైదరాబాద్ ఇప్పుడు అమెజాన్, ఇతర ప్రముఖ గ్లోబల్ టెక్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లకు నిలయంగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ వేలాది స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నది. ప్రపంచంలో మూడో వంతు టీకాలను ఉత్పత్తి చేస్తూ తెలంగాణ గ్లోబల్ ఫార్మాస్యూటికల్ హబ్‌గా నిలిచింది.

-కేటీఆర్

› 2

# జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్‌దే!

- కాంగ్రెస్ చానల్ సర్వేలో తేల్చి చెప్పిన ఓటర్లు
- టికెట్ కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే కొట్లాటలు
- అధిష్ఠానానికి నాయకుల ఫిర్యాదుల వెల్లువ
- లోపాయికారిగా టికెట్ కోసం ప్రయత్నాలు
- తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకున్న అజారుద్దీన్



హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 21 ( నమస్తే తెలంగాణ ): మాగంటి గోపీనాథ్ మరణవార్తను నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోకముందే కాంగ్రెస్ నాయకులు ఎవరికివారు టికెట్ గురించి చేస్తున్న ప్రకటనలను చూసి జనం చీదరించుకుంటున్నారు. మాగంటి మృతి చెంది రెండు వారాలే అవుతున్నది. అప్పుడే టికెట్ కోసం కాంగ్రెస్ నాయకులు పోటీపడుతుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఆశావహులు ఎవరికి వారే జూబ్లీహిల్స్ టికెట్ తనకేనని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం నియోజకవర్గంలో తమకు అనుకూలంగా ఉండే ఒక టీవీ చానల్‌తో సర్వే చేయించింది. అయితే, సర్వే ఫలితాలు వ్యతిరేకంగా రావడంతో కాంగ్రెస్ నిరాశలో మునిగిపోయింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్ల నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు హస్తం పార్టీ అంతర్గతంగా ఓ సర్వే చేయించింది. ఆ బాధ్యతను పార్టీ నేతకు చెందిన ఓ చానల్‌కు అప్పగించింది. ఆ చానల్ ప్రతినిధులు నియోజకవర్గం మొత్తం తిరిగి ఓటర్ల అభిప్రాయం తెలుసుకున్నారు. అనంతరం నివేదికను పార్టీ పెద్దలకు పంపించారు. ఆ రిపోర్ట్‌ను చూసి కాంగ్రెస్ నాయకులు షాకయ్యారట. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయింది చాలని, మళ్లీ ఆ పార్టీకి ఓటు వేసే ప్రసక్తే లేదని ఓటర్లు తేల్చి చెప్పారు. ఇది బీఆర్‌ఎస్ అడ్డా అని, కేసీఆర్ ఎవరిని నిలబెట్టినా వారికే ఓటు వేస్తామని ఓటర్లు తేల్చి చెప్పినట్టు సర్వేలో తేలింది. అలాగే, ఇక్కడి నుంచి ఓ నాయకుడు పోటీ

› 2వ పేజీలో

# కౌశిక్‌రెడ్డి అరెస్ట్ ; విడుదల

- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద అదుపులోకి
- విదేశీ పర్యటన ముగించుకొని వస్తుండగా దుశ్చర్య
- హనుమకొండ సుబేదారి పోలీసు స్టేషన్‌లో కేసు
- ఓ కాంట్రాక్టర్ ఆరోపణల ఆధారంగా నమోదు
- రోజంతా పోలీస్‌స్టేషన్‌లోనే ఎమ్మెల్యే కౌశిక్
- మొదటి ఎఫ్ఐఆర్‌లో సెక్షన్లు మార్చిన పోలీసులు
- సాయంత్రం వరకు జడ్జి ఎదుట హాజరు.. › 5
- రిమాండ్‌ను తిరస్కరించి బెయిల్ మంజూరు
- అరెస్టుపై కేటీఆర్, హరీశ్, ఎర్రబెల్లి, వేముల ఖండన
- కాంగ్రెస్ వేధింపులకు బెదరబోమని హెచ్చరిక
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం




NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply.

Issued in the interest of consumers


# తెలంగాణలో జై ఆంధ్రప్రదేశా?

- వరంగల్‌లో 'రాజముద్ర' సాక్షిగా రాష్ట్రానికి అపకీర్తి
- భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై బాబు యోగాంధ్ర ప్రసంగం
- మిగతా రాష్ట్రాల్లో కేవలం మోదీ ప్రసంగమే లైవ్
- తెలంగాణ ప్రజల్లో వెల్లువెత్తిన ఆగ్రహం

› 8



# నేత కార్మికుడి ఆత్మహత్య

- ఉపాధి లేక..
- అనారోగ్యానికితోడు అప్పుల భారం › 2
- సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విషాదం